ANDHRA BHOOMI ... Grams: "BHOOMI"
Phone: Editorial—72127 ... Redg. H. 309
SECUNDERABAD, ANDHRA PRADESH Office—Three Lines—72126

ఉదయం *

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరాశాస్త్రి

112442

ఆంధ్రభూమి చందారేట్లు

	స్థానిక ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
ఒక నెలకు	4-10	4-75	5-35
మూడు నెలలకు	12-25	14-00	16-00
అర్ధ సంవత్సరానికి	24-00	27-50	31-50
సంవత్సరానికి	47-00	54-00	62-00

వివరాలకు సర్క్యులేషన్ మేనేజర్ "ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆంధ్ర)

ఆంధ్రభూమి ప్రకటనరేట్లు
1971 ఏప్రిల్ 1 నుంచి

బ్యాణువల్	240 సెం.మీ వరకు సెం.మీ.	రు 4-00
కంటాక్టు	250 సెం.మీ. 12 నెలలకు	 3-00
కంటెనీ టెండర్లు, కోరు నోటీసులు		 5-00
కంటెనీ అధ్యక్షోపన్యాసాలు	సెం.మీ	రు 4-00
ప్యానల్స్	బ్యాణువల్	రు. 30/-
	కంటాక్టు (26 ప్యానల్స్-12 నెలలు)	రు 25/-

(సర్చార్జి 10% అదనం
వివరాలకు అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్
"ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆంధ్ర)

సంపుటి 11 : సంచిక 303 * సికింద్రాబాద్ 10—8—1971 మంగళవారం * 4 పేజీలు : 13 పైసలు

రష్యాతో సైనికసహాయఒప్పందం పైసంతకాలు

ఆపత్సమయాలలోపరస్పరం ఆదుకోడానికి నిర్ణయం

మనదేశంపై కన్నువేసేవారికి హెచ్చరిక వంటిదని స్వరణ్‌సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 9 (యు.ఎన్.ఐ., పి.టి.ఐ.)

భారత, రష్యాలలో దేనిపై ఇతర దేశం దాడిజరిపినా ఉభయ దేశాలు సంప్రదించుకొని సమష్టిగా చర్య గైకొనడానికి అవకాశం కల్పించే ఒడంబడికపై విదేశాంగ మంత్రులు స్వరణ్‌సింగ్, ఆండ్రీగ్రోమికో నేడు ఇక్కడ సంతకాలు చేసారు.

భారతదేశ సార్వభౌమాధికారాలకు, ప్రాదేశిక సమగ్రతకూ భంగం కలిగించే దురాక్రమణ చర్యలకూ ఏ రాజ్యమూ తలవడకుండా నిరోధించడానికి ఈ ఒడంబడిక ఒక బెడురుగా ఉండగలదని స్వరణ్‌సింగ్ ప్రకటించారు

ఉభయదేశాల మధ్య స్నేహ, సహకార సంబంధాలను పటుతరంచేయడానికి శాంతి సాధనా కృషికి మరింత దోహదం కలుగజేయడానికి కుదుర్చుకున్న ఈఒడంబడిక ఇరవై సంవత్సరాల పాటు అమలులో ఉంటుంది

ఆ ఒడంబడిక కుదిరినట్లు పార్లమెంటు ఉభయసభలలో నేడు ప్రకటించినప్పుడు సభ్యులు నుదీర్ఘంగా హర్షధ్వానాలుచేసారు.

ఉభయ దేశాలలో దేనిపైనయినా ఇతర దేశం దాడి జరిపినా లేక దాడిజరిపే ప్రమాదమున్నా భవిష్యత్ కార్యక్రమ నిర్ణయానికై పరస్పరం సంప్రదింపులు జరుపుకోవాలని ఆ ఒడంబడికలో ఉన్నది. ఆ ఒడంబడిక ప్రతులనుఉభయ సభలకు సమర్పించారు

దాడి ప్రమాదాన్ని తొలగించి శాంతి భద్రతల పరిరక్షణకు ఉభయ దేశాలు తగు చర్యలు గైకొనాలని కూడా ఆఒడంబడికలో నిర్దేశించారు

ఉభయదేశాలలో ఏఒక్కదానికి వ్యతిరేకంగా లక్షించిన సైనిక కూటమిలో నూ చేరకూడనికూడా భారత, రష్యాలు అంగీకరించాయి,

భారత రష్యాలలో ఏఒకటి మరో దానిపై దురాక్రమణకు తలపడకుండా ఉండడమేకాక ఈ ఒడంబడిక ప్రకారం ఒకరికి సైనికంగా నష్టం వాటిలే రీతిలో తన భూభాగం ఉపయోగపడకుండా మరో దేశం జాగ్రత పడవలసిఉంటుంది ఈ ఒడంబడికకు అనుగుణంగా ఉండని అంశాలపై ఈరెంటిలో ఏదేశమూ ఇతర దేశంతో బహిరంగంగా లేదా రహస్యంగా అంగీకారానికి రాకూడదు.

వాణిజ్య, వర్తక కమ్యూనికేషన్ తదితర రంగాలలో మరింతగా పరస్పర సహకారించుకోవాలని ఉభయ దేశాలు అంగీకరించాయి

అరవైఏండ్ల సంవత్సరాలపాటు అమలులోఉండే ఈ ఒడంబడికను ఆతరువాత ఐదేళ్ళకొకసారి పొడిగిస్తారు పొడిగింపునకు ఏ దేశమైనా ఇష్టపడకపోతే ఒక సంవత్సరముందుగా ఆ విషయం తెలపాలి నెలరోజులలో ఆ ఒడంబడికను రద్దుచేస్తారు

యావన్మందికి ఆశ్చర్యంగా పరిణమించిన ఈ ఒడంబడిక విషయాన్ని తమ మంత్రివర్గ సభ్యులకు నేటిఉదయం జరిగిన అత్యవసర సమావేశంలో ప్రధాని ముందుగా తెలిపారు. ఆతరువాత గంటన్నరకు పార్లమెంటులోని ప్రతిపక్ష పార్టీల నాయకులను ఆహ్వానించి వారికికూడా ఆ ఒడంబడిక విషయం తెలిపారు.

ఆ ఒడంబడిక గురించి విదేశాంగ మంత్రి స్వరణ్‌సింగ్ లోక్‌సభలో ప్రకటించినప్పుడు ప్రధాని ఇందిరాగాంధీ కూడా సభలోనే ఉన్నారు

ఉభయ దేశాలమధ్య ఉన్నతస్థాయిలో రహస్య సమాలోచనలు జరిగిన అనంతరం ఈఒడంబడిక కుదిరినది.

ఏ దేశం మనపైదాడిజరిపినా మనకు సైనిక సహాయం అందజేయడానికి ఈ ఒడంబడికద్వారా రష్యా బాధ్యతం చేసినట్లయినది.

యుద్ధానికి సిద్ధంగాఉన్నట్టు యాహ్యాఖాన్ బెదరిస్తున్న వేదరిస్థితిలో సోవియట్ ప్రతినిధి బృందం గ్రోమికోను పంపినది

అమెరికా, చైనాలు పాకిస్తాన్‌కు సైనిక

(మిగతా 2వ పేజీలో)

భారత రష్యా ఒప్పందంపై రాష్ట్రపతి ముఖ్యమంత్రి హర్షం

హైదరాబాద్, ఆగస్టు 9 (పి.టి.ఐ)

నేడు ఢిల్లీలో కుదుర్చుకున్న భారత సోవియట్ ఒప్పందంపట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.

ఈ ఒప్పందంవల్ల భారత సోవియట్ దేశాలమధ్య అవగాహన స్నేహ సంబంధాలు మరింతగా బలపడగలవని రాష్ట్రపతి ముఖ్యమంత్రి అభిప్రాయపడినారు.

రోజర్స్, ఉథాంట్ సహాలోచనలు

ఐక్యరాజ్యసమితి ఆగస్టు 9 (రాయిటర్)

బంగాదేశ్ విషయంలో ఇండియా-పాకిస్తాన్ దేశాల మధ్య సమస్యలను గురించి అమెరికా విదేశాంగ మంత్రి రోజర్స్ నేడు సమితికార్యదర్శి ఉథాంట్‌తో చర్చలు జరిపారు.

తమిళనాడుఆంధ్రమధ్య కొత్త బస్సురూట్లు

మద్రాసు, ఆగస్టు 9 (పి టి ఐ)

సేలం-తిరుపతి తిరుచిలూరు-తిరుపతి తిరువన్నామలై-తిరుపతి, మద్రాసు-పెలూరు మద్రాసు-చిత్తూరుమధ్యతమిళనాడు రోడ్డు రవాణాసంస్థలూ, విజయవాడ-మద్రాసు నెల్లూరు-మద్రాసు అనంతపురం-మద్రాసు మధ్య ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణాసంస్థ వారు బస్సుర్పి నడపడానికిగాను ఉభయ రాష్ట్రాలమధ్య ఒక ఒప్పందం జరిగింది.

నగర న్యాయవాదిఇంటి నుండి అక్రమధనం అధికారుల స్వాధీనం

మద్రాసు, ఆగస్టు, 9 (పి టి ఐ)

హైదరాబాద్‌లోని ఒక ప్రముఖ న్యాయవాది ఇంట్లోనూ, మద్రాసులోని ఒక మాజీ అంతరాతీయ వ్యాపార సంస్థ అధికారి ఇంట్లోను 49650 రూపాయల మేరకు మనదేశ కరెన్సీని, విదేశ మారక ద్రవ్య అక్రమ వ్యాపారానికి సంబంధించిన కాగితాలను అదాయం పన్నుశాఖ అధికారులు పట్టుకున్నారు.

బండ్లమెట్టుపట్ట సీసం ఖనిజం త్రవ్వకం వచ్చే యేడు ప్రారంభం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ ఆగస్టు 9

గుంటూరు జిల్లా బండమెట్ట వద్ద ఇటీవల సీసపు ఖనిజం బయల్పడినదనీ, యీ ఖనిజం త్రవ్వకం పూర్తిచేయడంలో దేశంలో మూల లోహాల త్రవ్వకంలో నూతనాధ్యాయం ప్రారంభం కాగలదని ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నేడు రాష్ట్ర విధాన సభలో అన్నారు.

1972 మార్చి నాటికి యీ ప్రాజెక్టు లోటదగ్గ కార్యక్రమం పూర్తవుతుందని అప్పటికి రోజుకు వంద టన్నుల ఖనిజం త్రవ్వకం జరుగుతుందని, 1973 నాటికి 3 వందల టన్నుల ఖనిజం త్రవ్వకం జరుగుతుందని ముఖ్యమంత్రి చెప్పారు.

బండమెట్ట ప్రాజక్టు నివేదిక 1973 నాటికి సర్దం కాగలదని శ్రీ బ్రహ్మానందరెడ్డి సావధాన తీర్మానానికి సమాధానంగా చెప్పారు.

ఒంగోలు జిల్లా ఉమ్మడివరం. వరప జిల్లా జంగమరాజపల్లి వద్ద కూడా సీసం ఖనిజ నిక్షేపాలకై అన్వేషణ కొనసాగుతున్నదని కూడా ముఖ్యమంత్రి చెప్పారు

నూతన సోషలిస్టు పార్టీ చైర్మన్‌గా కర్పూరి ఠాకూర్ ఎన్నిక

న్యూఢిల్లీ ఆగస్టు 9 (యు.ఎన్ ఐ)

సంయుక్త సోషలిస్టు పార్టీ, సోషలిస్టు పార్టీల విలీనీకరణలో నూతనంగా ఆవిర్భవించిన "సోషలిస్టు పార్టీ"కి చైర్మన్‌గా కర్పూరి ఠాకూర్, ప్రధాన కార్యదర్శిగా త్రిపురదండపాణి ఏకగ్రీవంగా ఎన్నికైనారు

ఆంధ్రకేసరి శత జయంత్యుత్సవాల నిర్వహణకు నిర్ణయం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, ఆగస్టు 9

ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు శతజయంత్యుత్సవాల జరపాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది

ఇందుకోసం లక్షరూపాయలు మంజూరు చేసి ఒక కమిటిని నెలకొల్పారు

విధానసభలో శ్రీమతి జి యశోద్యరీబాయి ప్రశ్నకు సమాధానం చెప్పుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈ విషయం వెల్లడించారు

'భారత-రష్యా సంబంధాలలో చరిత్రాత్మకమైన ఒడంబడిక'

స్వరణ్‌సింగ్, గ్రోమికోల అభివర్ణన

న్యూఢిల్లీ ఆగస్టు 9 (యు.ఎన్ ఐ)

భారత-సోవియట్ యూనియన్ మధ్య స్నేహం సహకారం మరింత దృఢతరం కావడానికి, శాంతికి విరుద్ధ దోహదం కల్పించడానికి నేడు సంతకాలు జరిగిన ఒడంబడిక ఉభయ దేశాల సంబంధాలలో "చరిత్రాత్మకమైనదని" ఇరుదేశాల విదేశాంగ మంత్రులు శ్రీ స్వరణ్‌సింగ్ ఆండ్రీ గ్రోమికో అభివర్ణించారు

ఒడంబడికపై సంతకాలు చేసిన సమయంలో విదేశాంగ మంత్రులు కరచాలనం చేసుకుంటూ, భారత - సోవియట్ యూనియన్ మధ్య మైత్రీ సంబంధాలకు స్ఫూర్తియైన ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పునాదులు వేశారని ప్రశంసించారు. ఉభయ దేశాల మధ్య సంబంధాలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందడానికి ఈ ఒడంబడిక ద్వారా అవకాశం లభిస్తుందని వారిద్దరు చెప్పారు

సోవియట్ విదేశాంగమంత్రి గ్రోమికో భారతదేశానికి వచ్చినందుకు శ్రీ స్వరణ్‌సింగ్ అత్యంత సంతృప్తి వెలిబుచ్చుతూ ఇరు ఉభయదేశాలకు ఆందోళన కలిగిస్తున్న [illegible] ప్రశ్నలకు సంబంధించి పరస్పర సంప్రదింపులకు ఈ ఒప్పందం తోడ్పడగలదని అన్నారు. శాంతంలో సంభవిస్తున్న కాలంలోనే వీరు భారతదేశం సందర్శిస్తున్నారని అన్నారు. శాంతి పరిరక్షణ, యుద్ధనివారణ అనే మన ఉభయదేశాల దృఢ నిర్ణయాన్ని ఈ ఒడంబడిక విదితం చేస్తున్నదని శ్రీ స్వరణ్‌సింగ్ తమ ప్రసంగంలో చెప్పారు

ఆండ్రీ గ్రోమికో తమ ప్రసంగంలో ఈ ఒడంబడిక ఇరుదేశాల సంబంధాలలో చరిత్రాత్మకమైనదని చెప్పారు ఈ ఒడంబడిక శాంతిని సామ్యాన్ని పటిష్టంగా చేయవలసిన అవసరంలేదని. తాత్కాలిక పరిస్థితులలో ఏమి తలెత్తకుండా ఉభయ దేశాలు, ఇరుదేశాల ప్రజలు, శాంతి పరిరక్షణపట్ల వారి అకాంక్ష అనే దీర్ఘకాలిక లక్ష్యాలకు ఉభయదేశాలసంబంధాలకు మూలాధారంగా ఉన్నవని గ్రోమికో అన్నారు.

పంచాయతీరాజ్, పుర పాలక శాఖల పద్దులకు విధాన సభ ఆమోదం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, ఆగస్టు 9

పంచాయతీరాజ్ శాఖ పద్దులను రాష్ట్ర విధాన సభ నేడు ఆమోదించినది సమాజాభివృద్ధి కార్యక్రమాలకు అదనపు వికాస పథకాలకు 7 కోట్ల 16 లక్షల రూపాయలను మంజూరు చేసారు.

మునిసిపల్ శాఖ పద్దులను కూడా సభ ఆమోదించినది

పంచాయతీ సమితుల అధ్యక్షుల అధికారాలు చెందే విషయం ప్రభుత్వపరిశీలనలో ఉన్నదని అంతకుముందు చర్చకు సమాధానమిస్తూ పంచాయతీరాజ్ మంత్రి శ్రీ తోట రామస్వామి చెప్పారు

మునిసిపల్ శాఖ పద్దులపై చర్చకు సమాధానం చేస్తూ మంత్రి వెంకటరామనాయుడు నాలగవ పథకాలకాలంలో మూగర్భ డ్రైనేజీ పథకాలపై చేపట్టడం లేదని వివరించారు.

విప్లవకవుల అరెస్టుపై విధాన పరిషత్తులో హోమ్‌మంత్రి వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, ఆగస్టు 9

విప్లవ రచయితలు జ్వాలాముఖి, నిఖిలేశ్వర్ వెరబందరాజులను విప్లవకారులతో సంబంధాలుపెట్టుకున్న కారణంగా అరెస్టుచేసినట్టు హోమ్‌మంత్రి శ్రీ వెంగళరావు నేడు విధాన పరిషత్తులో ఒకసావధాన తీర్మానాన్ని పురస్కరించుకుని వివరించారు

ఆయుధాల సేకరణలో తోడ్పడారనీ, పోరాటాలకోసం యువకులను దళాలలో చేర్పించడానికి ప్రయత్నించారనీ, సాయుధ పోరాటాలను సమర్థించారనీ మంత్రి అన్నారు.

విప్లవ కవుల అరెస్టును ఖండించు, ఉపాధ్యాయ ప్రతినిధులతోసహా పలువురు సభ్యులు వారిని విడుదలచేయాలనికోరారు.

ఈ కవులనుగురించి రష్యన్ పత్రికలు ఏదైనా ఆరోపణలు చేసినవియం ఆలోచిస్తామని మంత్రి హామీఇచ్చారు.

ముజీబ్‌పై సైనిక కోర్టులో విచారణ

రావల్పిండి, ఆగస్టు 9 (రాయిటర్)

బంగ్లాదేశ్ నాయకుడు షేక్ ముజీబుర్ రహమాన్‌పైగల కేసులను సైనిక కోర్టులో విచారిస్తారని పాకిస్తాన్ అధికార ప్రతినిధి ఒకరు నేడిక్కడ తెలియజేసారు పాకిస్తానికి వ్యతిరేకంగా యుద్ధాన్ని ప్రేరేపించడం మొదలుగాగల కొన్ని నేరాలను ముజీబ్‌పై ఆరోపించారు

కేంద్రాన్ని 10 కోట్లు సహాయం కోరనున్నట్టు ఆర్థిక మంత్రి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, ఆగస్టు 9

రాష్ట్రంలో వరాభావంవల్ల ఏర్పడిన త్రీవపరిస్థితి నెదుర్కోవడానికి కేంద్రాన్ని పదికోట్లు సహాయం కోరదలచినట్టు ఆర్థిక మంత్రి శ్రీ కె. విజయభాస్కరరెడ్డి నేడు విధాన పరిషత్తులో బడ్జెట్ చర్చకు సమాధానమిస్తూ చెప్పారు.

జిల్లాలలో పర్యటించి వివరాలు సేకరించవలసిందిగా రెవిన్యూబోర్డు సభ్యులను కోరినట్టు ఆయన తెలిపారు

రాయలసీమ అభివృద్ధి కోరు ఒక మానేజర్ పోస్టును సృష్టించేసిందని, తెలంగాణ అభివృద్ధి పథకం సిద్ధమవుతున్నదని ఆయన తెలిపారు

టిబెట్ నిర్మాణాలన్ని క్రమబద్ధంచేయాలన్న అభ్యర్థనపై ప్రభుత్వం త్వరలోనే వకటన చేయగలదని ఆ యన సహమీ ఇచ్చారు.

హరిజన గిరిజన వర్గాలకు పెనుకబడిన కులాల వారికి పూర్వకంటే అధిక మొత్తాలు కేటాయించామనిబలహీన వర్గాలను అభివృద్ధిపరచడంద్వారా సోషలిస్టు సమాజ వ్యవస్థ సాధనకు ప్రస్తుత బడ్జెటు పథనిర్దేశం చేస్తున్నదని ఆయన స్పష్టపరచారు

బలహీన వర్గాలకోసం 40 నుండి 50 వేల దాకా ఇళ్ళు కట్టదలచామని జీవిత బీమా సంస్థను సహాయం కోరామని ఆయన తెలియజేశారు.

ఇది కేవలం "ఎలక్షన్ బడ్జెటు" అన్న విమర్శను మంత్రి ఖండించారు

అందరకు ముందు జనసంఘ సభ్యుడు శ్రీ వి రామారావు చర్చను ముగిస్తూ బడ్జెటు ఎన్నికలదృష్టితో మాదిరిగాఉన్నదని అనలు జరిగేది కాదని అన్నారు.

వివిధ వ్యక్తులకు సంస్థలకు కోటాలు మంజూరు వ్యవహారంపై దర్యాప్తు జరుపాలని, కోటాలు లైసెన్సులు ఇచ్చు పద్ధతిని సాకల్యంగా పరిశీలించాలని అన్నారు. ఉభయ్ యం తాంగంలో అవినీతి చెచ్చు పెరిగిపోయిందని ఇక చక్కబడే అవకాశం కనబడుగా తయారైనదని ఆయన అన్నారు

రాష్ట్ర సమైక్యత కోసం అవసరమైతే శ్రీ బ్రహ్మానందరెడ్డి రాజీనామాచేయాలనీ, బలిష్ఠుడైన పదవీ త్యాగం వల్ల రాష్ట్ర సమైక్యత నిలవగలిగితే అయనఅందుకు వెనుకాడరాదని శ్రీ రామారావు అన్నారు.

శ్రీ జి పాండుజన్యంరాష్ట్రసమైక్యతను కాపాడడానికి అంతా కలసి కృషి చేయాలన్నారు

సాక్ రజాకార్ల కాల్పులు పలు ఇద్దరుశరణార్థుల మృతి ఒకరికిగాయాలు

మాచిపోర్ ఆగస్టు 9 (పి టి ఐ)

బదిహీనుమంది పాకిస్తాన్ రజాకార్లు మన సరిహద్దు ప్రాంతంలోనికి కాల్పులు సాగించడంవల్ల ఇద్దరు బంగ్లాదేశ్ శరణార్థులు మరణించారు. ఒక భారతీయుడు గాయపడాడు. విరంగీ దాంగా అనే భారతీయ గ్రామంలోనికి చొచ్చుకొనివచ్చిన రజాకార్లపై మన సరిహద్దు రక్షకదళం కాల్పులు సాగించగా ఒక రజాకార్ మరణించారు

వ్యవసాయదారులకు భూముల కేటాయింపుపై పరిశీలన

విధాన పరిషత్తులో మంత్రి జి సంజీవరెడ్డి వెల్లడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ ఆగస్టు 9

సహకార వ్యవసాయం సాగించే నిమిత్తం వ్యవసాయదారులకు అటవీ భూములను కేటాయించే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్టు కార్మిక మంత్రి శ్రీ జి సంజీవరెడ్డి నేడు విధాన పరిషత్తులో చెప్పారు

జంటనగరాలలో "ప్రతి కుటుంబంలోను కనీసం ఒకరికైనా ఉద్యోగంఇచ్చే పథకం కింద బలహీన వర్గాలకు చెందిన వారికి ఉద్యోగాలిచ్చే విషయంకూడా ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆయన శ్రీ సింగరాజు రామకృష్ణయ్య ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

కాకినాడ రేవు అభివృద్ధికి కమిటీ ఏర్పాటు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, ఆగస్టు 9

సాలీనా ఇరవైలక్షల టన్నుల సరుకు రవాణా చేయడానికి వీలుగా కాకినాడ రేవును అభివృద్ధి పరచడానికి సమగ్రమైన పథకాన్ని సిద్ధం చేయించడానికి రాష్ట్ర ప్రభుత్వం సాంకేతిక నిపుణుల కమిటిని ఏర్పరచినది.

ముజీబ్‌కు ప్రాణహాని జరిగితే తీవ్ర పరిణామాలు

యాహ్యాఖాన్‌కు సర్దార్ స్వరణ్ సింగ్ హెచ్చరిక

న్యూఢిల్లీ ఆగస్టు 9 (యు ఎన్ ఐ)

బంగాబంధు ముజీబుర్ రహమాన్‌ను కోర్టు మార్షల్ చేసి మన్న యాహ్యాఖాన్ పెద్దరంపుపివియం సమయం వచ్చినప్పుడు ఐక్యరాజ్య సమితిలో లేవదీయగలమని విదేశాంగమంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ నేడు లోక్‌సభలో ప్రకటించారు.

మానవ హక్కుల సంఘంముందు ఈ సమస్య లేవదీయవచ్చునని ఆ యన అన్నారు

ముజీబుర్ రహమాన్‌ను కోర్టుమార్షల్ చేసినట్టయితే తీవ్రపరిణామాలేర్పడగలవని ఆయన పాకిస్తాన్ సైనికప్రభుత్వాన్ని హెచ్చరించారు

యాహ్యాఖాన్ ప్రెసిడెంట్ తలపెడుతున్న దారుణచర్యను విశ్వమానవ జాలి యావత్తు ఖండించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

గృహ నిర్బంధంలోనో లేక కారాగారంలోనోఉన్న ముజీబ్ ఆయనకుటుంబ సభ్యుల ప్రాణహాని జరుగకుండా చూడాలని ప్రపంచదేశాలు దృష్టి సారించినట్టు ఆయన తెలియజేశారు

ముజీబ్‌కు గనుక ప్రాణహాని జరిగితే బంగ్లాదేశ్‌లో పరిస్థితి విషమరూపం దాల్చగలదని అందుకు బాధ్యత పాకిస్తాన్‌దేనని ఉండగలదని సర్దార్ స్వరణ్‌సింగ్ అన్నారు

బంగ్లాదేశ్‌కు చెందిన 170 సీటులలో 167సీటులు గెలచుకొని పాకిస్తానీయ అసెంబ్లీలో పూర్తి మెజారిటి సంపాదించిన నేపథ్యం అవామీలీగ్ నాయకుడుగా షేక్ ముజీబ్ పాకిస్తాన్‌కు కాబోయే ప్రధాని అని యాహ్యాఖాన్ ఒకప్పుడు అన్నారని ఆయన గుర్తు చేశారు

ప్రజా నిర్ణయాన్ని పాటించకుండా మానవ హక్కులమీద సాగిస్తూ బంగ్లా ప్రజల ప్రియతమ నాయకునిగా మారిపోయిన కోర్టు విచారణ ద్వారా హత్యకు గురిచేసి దాన్ని నేరస్థుడిచేత జరిపిన నిర్ణయంగా అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు

ముజీబ్ ప్రాణానికి హామీ ఇవ్వలేనని యాహ్యా ప్రకటన

లండన్ ఆగస్టు 9 (యు ఎన్ ఐ)

బంగాబంధు షేక్ ముజీబుర్ రహమాన్ విచారణ పాకిస్తాన్ జైలులో సేమంగా ఉన్నారని పాకిస్తాన్ ప్రెసిడెంట్ యాహ్యాఖాన్ లండన్ నుంచి వెలువడే "సన్‌డే టైమ్స్" పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు

పశ్చిమ పాకిస్తాన్ జైలులోని అత్యధిక తరగతి సౌకర్యాలు ఆయనకు కల్పించామనికూడా చెప్పారు

"ఇవ్వాళ్ల దాటితే ముజీబ్ ప్రాణానికి హామీ ఇవ్వలేను" అయితే ఆయనను రేపే కాల్చి చంపివేసామని అర్థంకాదు ఆయన ఆనారోగ్యంతోనే మరణించవచ్చు అని యాహ్యాఖాన్ అన్నారు

జైలులో ముజీబ్ కాయకష్టం చేయడం లేదు చిన్న గదిలో మంచం. ఫ్యాను, వేడి నీళ్ళు ఉన్నాయి అందుబాటులో వైద్యుడుకూడా ఉన్నారు అని యాహ్యాఖాన్ చెప్పారు.

బంగ్లాదేశ్ సమస్యపై ఇందిరకు మద్దతుగా 12 లక్షల మంది ప్రదర్శన

న్యూఢిల్లీ, ఆగస్టు 9 (పి.టి.ఐ) (యు. ఎన్. ఐ.)

బంగ్లాదేశ్, సోవియట్, సెక్యులరిజం మున్నగు విషయాలలో ప్రధాని శ్రీమతి ఇందిర అనుసరిస్తున్నవిధానాలకు మద్దతు ప్రకటిస్తూ నేడిక్కడ సుమారు 12 లక్షల మందికిపైగా ప్రజలు బ్రహ్మాండమైన ప్రదర్శన జరిపారు.

రామలీలా మైదానం నుండి ప్రారంభమైన ఈ ప్రదర్శనకు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్య నాయకత్వం వహించారు.

ప్రదర్శనలో పాల్గొన్నప్రజలు శ్రీమతి ఇందిరకుఅనుకూలంగా నినాదాలుచూపిన అట్టలను చేతధరించారు. ప్రదర్శకుల రద్దీతో ఢిల్లీవీధులు కిటకిటలాడాయి. అనేక శోభ్లు రాకపోకలు సంతించిపోయాయి

బంగ్లా ప్రజల వీరోచితపోరాటాన్ని బలపరుస్తూ ప్రదర్శకులు ముక్తకంఠంతో నినదించారు.

ప్రదర్శనలో అనేకమంది ముఖ్యమంత్రులు, అధికార కాంగ్రెస్ రాష్ట్రాల అధ్యక్షులుకూడా పాల్గొన్నారు

ఉరేగింపు సుమారు 8 కిలోమీటర్ల పొడవున ఉన్నది

భారతదేశం-సోవియట్ మైత్రియన్‌తో కుదుర్చుకున్న ఒప్పందం మనం అనుసరిస్తున్న తటస్థ విధానానికి విరుద్ధమైనదికాదని శ్రీమతి ఇందిర బోట్‌క్లబ్‌వద్ద ప్రదర్శకుల నుద్దేశించి ప్రసంగిస్తూ అన్నారు

"మనతో స్నేహంగాఉన్న ఇతర దేశాలుకూడా ఇలాంటిమైత్రీ ఒప్పందాలు కుదుర్చుకునేందుకు పెఒప్పందం అవకాశం కల్పిస్తుందని"అమె అన్నారు.

సైనికకూటములకు దూరంగాఉండడం భారతదేశ విధానమని సోవియట్ యూనియన్‌కు చెప్పామని, సోవియట్ అధికారులు దీనిని అంగీకరించారని శ్రీమతి ఇందిర చెప్పారు.

భారత-సోవియట్ ఒప్పందం వల్ల మనదేశం బలపడుతుందని ఆమె అన్నారు.

భారత దేశం బలంగా ఉంటే అనేక దేశాలు దీనికి సహాయ పడతాయని అలాకాక మనం బలహీనంగా ఉంటే ఎవరూ సహాయ పడరని ఈ విషయం భారత ప్రజలు గ్రహించాలని ఆమె వివరించారు

గ్రోమికోకు పాకిస్తాన్ ప్రభుత్వ ఆహ్వానం

రావల్పిండి, ఆగస్టు 9 (ఎ పి.)

సోవియట్ విదేశాంగ మంత్రి గ్రోమికోను పాకిస్తాన్ ప్రభుత్వం ఆహ్వానించింది.

భరణాలరద్దుకై రాజ్యాంగసవరణ బిల్లు లోక్‌సభలో ప్రతిపాదన

న్యూఢిల్లీ, ఆగస్టు 9 (యు.ఎన్ ఐ)

మాజీ సంస్థానాధీశుల ప్రత్యేకహక్కులను రాజభరణాలను రద్దుచేయడానికై రాజ్యాంగాన్ని సవరించడానికి ఉద్దేశించిన ఇరవై ఆరవ రాజ్యాంగ సవరణ బిల్లును ప్రధాని ఇందిరాగాంధీ నేడు లోక్‌సభలో ప్రతిపాదించినప్పుడు సభ్యులు పెద్ద పెట్టున హర్షధ్వానాలు చేసారు

బిల్లును ప్రతిపాదించడానికి అనుమతించాలని సభను ప్రధాని అభ్యర్థించినప్పుడు ఏఒక్క సభ్యుడు అటుకడుపు కల్పించలేదు ఆక్షేపణ కూడా తెలుపలేదు

పార్లమెంటు శీతాకాల సమావేశంలోనే ఈ బిల్లుమఆమోదించడం పూర్తవుతుంది

రాజ్యాంగంలోని 291వ ఆర్టికల్, 362వ ఆర్టికల్ 366 (22)వ ఆర్టికల్‌ను తొలగించి దీనికి ఆర్టికల్ పేరట ఒక కొత్త ఆర్టికల్‌ను చేర్చడం ఈ సవరణ బిల్లు లక్ష్యం.

ఇప్పుడు కొత్తగా చేర్చదలచిన 362వ ఆర్టికల్‌లో ఈ బిల్లు ఆమోదింపబడి చటంగా రూపొందిన పదుటనంలో మాజీ సంస్థానాధీశుల ప్రత్యేక హక్కులు రాజభరణాలు రద్దవుతాయని నిర్దేశించారు.

పంచాంగం

మంగళవారం ఆగస్టు 10

స్వస్తిశ్రీ దాంధ్రదమాన విరోధికృత్ నామ సంవత్సర శావణ కృష్ణ దవితి మధ్యాహ్నం గం 1-10 నిముల వరకు తదుపరి ఎంచమి ఉత్తరాభాద్ర రాత్రి గం 9-31 నిముల వరకు రేవతి వర్జ్యం ఉదయం గం 8-28 నిముల నుండి గం 9-58 నిముల వరకు

ఉదయ మధ్యాహ్న సాయంసమయములు ఏకోత్తర ప్రయత్నములకూ శుభము కాదు. క్రిడారంగ సంబంధ విషయములు, గృహావసతియందు మార్పులు, ప్రయాణములు, ఉద్యోగ ప్రయత్నముల, స్వీకృతులేవని వ్యాపార సంబంధ వివరముల శుభఫలితముల నీయజాలదు

నాయకులకు వ్యాపారపు ఒప్పందములకూ గ్రహములు. భూములు కొనుగోలు చేయుటకూ ప్రయాణములకూ. ఉద్యోగ ప్రయత్నములకూ. స్వీకృతులేనికూ బహిరంగ సభలకూ శుభము

వ్యాపార రంగం;- వెండిబంగారములు, స్టాకులు, షేర్లు యధాలాభముగా మందును నూనెలు నూనెగింజలు ధరతగ్గును. ప్రతి, బుధవారం ధర హెచ్చును.

ఆంధ్రభూమి

మంగళవారం, 10 ఆగస్టు 1971

భారతదేశ శత్రువులకు చెంపపెట్టు

సాయంత్రం ఢిల్లీలో అడుగు పెట్టారు శ్రీ గ్రోమికో;- మర్నాడు ఉదయం ఒడంబడికమీద సంతకం చేశారు;- ఒడంబడిక ఎంత చరిత్రాత్మకమైనదో, అత్యంత స్వల్ప వ్యవధిలో మాటలు ముగించి నిర్ణయాలకు రావడం అంతకంటె అద్భుతమైన సంఘటన;- ఇంత చురుకుగా, ఇంచుమించు నిముషాలమీద, రెండు ప్రముఖరాజ్యాల ప్రభుత్వాలు పాలసీలు నిశ్చయించుకుని, ఒడంబడిక పానుకుని సంతకాలు చేసుకోవడం ఇటీవలి చరిత్రలో యిదే ప్రథమం;- అంతర్జాతీయ దౌత్య రంగంలో, రెండు దేశాల ప్రతినిధివర్గాలు సమాలోచనలు ఇంత త్వరగా ముగియడం. ఒడంబడిక లిఖిత ప్రతి తయారుకావడం, మహదాశ్చర్యకర సంఘటన;- పోనీ అంటే. లాంఛనప్రాయంగా పరస్పర స్నేహాన్ని ప్రకటించే ఒడంబడిక కాదు;- ఉభయదేశాల రక్షణకూ రెండింటిలోనూ ఏ దేశంమీద బనాసరే పరాయిరాజ్యం దాడిచేస్తే, రెండవ రాజ్య ప్రభుత్వం అందించే సహాయ, సహకారాలు ఏ రీతిగా ఉండాలో దౌత్యరంగ పరిభాషలో స్పష్టంగా వ్రాసుకున్న ఒడంబడిక.

ఐతే, పరిస్థితులు అలాంటివి.- మన దేశమూ, రష్యా, వేర్వేరు రకాల విషమ సమస్యలను నేటి తరుణంలో ఎదుర్కొంటున్నాము;- సమస్యల బాహ్యస్వరూపం భిన్నంగా కనబడినా, ఉభయ దేశాల ప్రయోజనాలూ సమస్యలతో పెనవేసుకున్నాయి;- కలిసి నిలబడాలి;- తప్పదు;- ఆ సంగతి గ్రహించిన తరువాత నీళ్ళు నమలడం దేనికి?- మీన మేషాలను లెక్కించడందేనికి?- భారత ఉపఖండంలో యుద్ధ జ్వాలలు చెలరేగే ప్రమాదం పొంచి వున్నున్నది;- విపత్కర పరిస్థితి తొలగిపోవచ్చును;- లేదా సంఘర్షణ అనివార్యం కావచ్చును;- అంచనాలకు అందని విచిత్ర పరిణామాలు నుడులు తిరుగుతున్నాయి.

తమతమ ప్రభుత్వాల పక్షాన అధికారికంగా, శ్రీ గ్రోమికో. సర్దార్ స్వరణ్ సింగ్. సంతకాలు చేసిన ఒడంబడిక అత్యున్నత స్థాయికి చెందినది;- సోవియట్ విదేశాంగ విధానంలో—తీవ్రం కాకపోయినా—గణనీయమైన మార్పును సూచిస్తున్నది;- అలాంటి పత్రం ఒకేఒక రాత్రిలో తయారవడం అనభవం;- రష్యన్ పరిపాలకుల "డిప్లొమసీ" ప్రతిభ సాటిలేనిది;- ఒడంబడిక అనేసరికి, ప్రతి అక్షరాన్నీ తూకంవేసి. సానపెట్టి వినియోగిస్తారు.

ఒడంబడిక ముసాయిదా ఇదివరకే మాస్కోలో తయారైందని సులభంగా తెలుస్తున్నది;- గడచిన 9వ తేదీన మన ప్రధాని దూతగా శ్రీ డి. పి ధార్‌గారు మాస్కో వెళ్ళారు;- శ్రీమతి గాంధీ స్వయంగా శ్రీ కోసిగిన్‌కు వ్రాసిన ఉత్తరాన్ని అందచేశారు;- సమాలోచనలు జరిగాయి

నిన్న 9వ తేదీన ఒడంబడిక ప్రకటించారు;- అనగా ఒక్క వారంరోజులకంటె తక్కువ వ్యవధిలో అంగీకారం కుదిరింది;- రష్యా-భారత దేశాలు మరింత సన్నిహితంగా వచ్చాయి.

ఒడంబడికను ముందు రష్యా దృక్పథంనుండి పరిశీలించుదాము;- పత్రాన్ని శ్రద్ధగా చదివితే. సోవియట్ ధ్యేయాలను సులభంగా అర్థం చేసుకోవచ్చును;- ఒకవేళ పాకిస్తాన్ మనమీద దాడి చేస్తే రష్యా మనకు ఏ విధంగా సహాయం చేస్తుంది?- అటువంటి ప్రమాదాన్ని నిరోధించాలని రష్యా ప్రయత్నిస్తున్నది:- యాహ్యా నియంతకు యిదొక వార్నింగ్;- అమెరికా ప్రెసిడెంట్ నిక్సన్‌కు పరోక్ష హెచ్చరిక;- ఇండియాను బలవంతంగా యుద్ధంలోకి దింపాలని యాహ్యానియంత ఆవేశపడుతున్నాడు;- జాగ్రత్త సుమా అని అతడిని రష్యా మందలిస్తున్నది; దాడి జరిపితే తీవ్ర పరిణామాలు సంభవిస్తాయి;- యుద్ధం రెండు దేశాలకు మాత్రమే పరిమితం కాదు;- అగ్రరాజ్యాలు రంగంలోకి దిగడం అనివార్యమవుతుంది;- అంతిమ ఫలితం ఎలా ఉన్నా, పాకిస్తాన్ అనే స్వతంత్ర రాజ్యం అంతర్ధానం అవడం ఖాయం;- అంచేత శాంతించవలసిందని సలహా యిస్తున్నది;- యాహ్యానియంతను అదుపులో పెట్టాలని అమెరికా ప్రెసిడెంటుకు సందేశమిస్తున్నది;- యాహ్యా నియంత కోసం రష్యాతో సంఘర్షించే పరిణామం రాకూడదని చైనా నియంతలకు అన్యాపదేశంగా తెలియచేస్తున్నది

రష్యా పరిపాలకులు భారత-పాకిస్తాన్ సాయుధ సంఘర్షణ నివారించడానికి చేసున్న తీవ్ర ప్రయత్నాలలో నిన్నటి ఒడంబడిక ప్రముఖ భాగం;- మనతో యింత గాఢ స్నేహాన్ని ప్రకటించిన తరువాత. యాహ్యానియంత విధిగా నిగ్రహం తెచ్చుకుని ప్రవరిస్తాడని రష్యన్ పరిపాలకులు విశ్వసిస్తున్నారు;- రష్యా పరంగా చదివితే, ఒడంబడికకు ఇంకొక అన్యయం కుదరదు.

అంతకంటె మనకు కావలసినదేమున్నది?- సర్దార్ స్వరణ్ సింగ్ గారు పార్లమెంట్‌లో ఇంకొక్కసారి స్పష్టం చేసినట్టు మనకు కావలసినవి శాంతి, సహజీవనం;- దురాక్రమణ వాంఛ మనకెన్నడూ లేదు;- మనం ప్రదర్శిస్తున్న ఓర్మి తలుచుకుంటే, మనకు ఆత్మగౌరవం లేదని చాలా దేశాలు అపోహ పడుతున్నాయి.

యాహ్యానియంత ఇప్పటికైనా వివేకం తెచ్చుకుంటేమంచిదే;- మనతో యుద్ధం వస్తే, పాకిస్తాన్ ఒంటరిగా లేదని ప్రగల్భాలు పలికాడు;- మనకూ స్నేహితులున్నారని ఇకనైనా తెలుసుకుంటాడా?- చెప్పలేము.- స్వయంగా అతడికి జ్ఞానోదయం రాదు;- వాషింగ్‌టన్. పెకింగ్ వరిపాలకులు నచ్చ చెపితే, రష్యా ప్రకటన చూసి భయపడతాడు

ఒడంబడికను మన పరంగా పరిశీలిస్తే మనకు కావలసినది అందులో ఉన్నదా?- ఒడంబడిక ప్రభావం యాహ్యానియంతమీద ఎంత వరకూ ఉంటుందో అంచనా వేయడం మన పనికాదు;- ఒకవేళ అతడు దాడి జరిపితే, ఎంతవరకూ రష్యా సహాయం మనకు లభిస్తుంది?- సంమర్థతలో ప్రత్యక్షంగా దిగనక్కరలేదు:- పాకిస్తాన్‌తో స్నేహం చెడినానరేనని మనకు బాహాటంగా అయుధాలు సరఫరా చేస్తుందా?- పాకిస్తాన్ దుశ్చర్యను అంతరాతీయ దౌత్యరంగంలో స్పష్టంగా ఖండిస్తుందా?- మనకు తెలియాలి;- హామీ కావాలి;- అలాంటి హామీలు ఒడంబడికలో ఉన్నాయా?

ఒడంబడికలో అంతర్జాతీయ దౌత్యరంగ పరిభాషను వినియోగించారు;- అది సహజం, అనివార్యం:- ఇలాంటి పత్రాలు "ధ్వని" పూర్వకంగా ఉంటాయి; వాక్యాలవెనుక అంతర్భావిహినిగా ప్రవహించే భావాలను గ్రహించాలి;- పరస్పర స్నేహ సహకారాలను ప్రకటిస్తూ పొందుపర్చిన అంశాలు చాలా వరకూమనకు అనుకూలంగా అనగా ప్రయోజనకరంగా ఉన్నాయనడంలోసందేహంలేదు;- ఐతే, రష్యా ధ్యేయం యాహ్యానియంతను అదుపులో పెట్టడంవరకే పరిమితం;- ఇంత బాహాటి ప్రకటనానంతరం పాకిస్తాన్-ఇండియా యుద్ధం రాదని రష్యా వరిపాలకుల విశ్వాసం;- అంచేత నిరీక్షించి చూడాలనుకుంటున్నారు;- ఒకవేళ యాహ్యానియంత అందరినీ ధిక్కరిస్తే?- అమెరికా ప్రెసిడెంటు ఎలా ప్రతిస్పందిస్తారో తెలియదు;- కమ్యూనిస్టు చైనాను మంచి చేసుకోవడానికి ఆయన తంటాలు పడుతున్నారు;- యాహ్యానియంత మధ్యవర్తిగా వ్యవహరిస్తున్నాడు;- అమెరికా ప్రెసిడెంటుకు భారతదేశంతో స్నేహం అక్కరలేదు;- పాక్ నియంతను బుజానికెక్కించుకున్నారాయన.

ప్రపంచమంతటిలోనూ "గొప్ప" ప్రజాస్వామిక దేశమైన అమెరికా వరిపాలకులు,ప్రపంచమంతటిలోనూ"పెద్ద"ప్రజాస్వామిక దేశమైన ఇండియాను శత్రుభావంతో చూస్తున్నారు:- క్రూరాతి క్రూరుడైన యాహ్యానియంతకు భ్రతదామరాలు పడుతున్నారు.

రష్యా నియంతృత్వ రాజ్యవరిపాలకులు భారతదేశ ప్రజాస్వామ్యాన్ని బలపరుస్తున్నారు;-అమెరికా పాలకుల ప్రజాస్వామ్య ప్రయత్నం కేవలం మోసమని తిరుగులేకండా రుజువయింది;- అంతేగాదు;- లక్షలాది అమాయకులను చంపివేస్తున్న రాక్షసుడికి ఆయుధాలిచ్చి మారణహోమాన్ని ప్రోత్సహిస్తున్నారు;- అమెరికన్ పరిపాలకులకు మానవత్వం కూడా లేదు:- తమ భవితవ్యాన్ని తామే నిర్ణయించుకునే హక్కు బాంగ్లా ప్రజలకు ఉందని మాస్కో ప్రభుత్వం నిన్నటి ఒడంబడికలో అన్యాపదేశంగా పేర్కొంది ఎవరు నియంతలు?- ఎవరు ప్రజాస్వామ్యవాదులు?- హేయమైన స్వార్థాన్ని అనుసరిస్తున్న ప్రెసిడెంటు నిక్సన్. "ప్రజాస్వామ్యం" అనే మాటను ఉచ్చరించడానికికూడా అర్హత కోల్పోయారు

నిన్నటి ఒడంబడిక యాహ్యానియంతను ఎంతవరకూ భయపెడుతుంది?- చైనా, అమెరికా పరిపాలకులు అనుసరించబోయే పాలసీమీద సమస్తమూ ఆధారపడి ఉంది:- నిరీక్షించాలి;- ఒకవేళ యాహ్యానియంతను అదుపులో పెట్టినా, బాంగ్లా సమస్య ఎలా పరిష్కారమవుతుంది? మనదేశంలోని కోటిమంది శాంతిశీకుల సంగతేమిటి?

అన్నీ ప్రశ్నలు;- సమస్తమూ అయోమయం;- స్వతంత్ర బాంగ్లా అవతరించేవరకూ కల్లోలస్థితి తప్పదు;- అంచేత సంఘర్షణ ప్రమాదం తొలగిపోలేదు;- ఏదో రూపంలో వచ్చి తీరుతుంది;- రష్యా ప్రభుత్వం మనకు అండగా నిలుస్తుంది కనుక. కేంద్ర ప్రభుత్వం ధైర్యంగా ముందుకుసాగి స్వతంత్ర బాంగ్లాదేశ్ అవతరణకు సహాయాన్ని అందించాలి; పాక్-బెదిరింపులతో ఎన్నేళ్లు బాధపడుతూండాలి;- సమస్య అటోయిటో తేలితేగాని భారత ఉపఖండంలో సుస్థిరశాంతి ఏర్పడదు:- చరిత్రాత్మకమైన ఒడంబడికను మన ప్రభుత్వం సద్వినియోగం చేసుకుని, జాతీయ ప్రయోజనాలను ధైర్యంగా సాధించాలి.

రష్యా - ఇండియా ఒప్పందం

(1వ పేజీ తరువాయి)

సహాయం అందచేసున్న తరుణంలో ఈ ఒడంబడికవల్ల ఇకఇప్పుడు మనకుకూడా రష్యానుండి సహాయం లభిస్తుంది

ఇండియా-రష్యా దేశాల మధ్య కుదిరిన మైత్రీ ఒప్పందం పట్ల వివిధ రాజకీయ పార్టీల నాయకుల హర్షం ప్రకటించారు. ఈ ఒప్పందం అటిసి విధానానికి స్వస్తి అని కొందరన్నా వామపక్ష యధోన్మాద వాదనలకు ఇది "బెదురు"గా ఉండగలదని అందరూ అభిప్రాయపడ్డారు.

హర్షం ప్రకటించిన వారిలో స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ సి రాజగోపాలాచారి జనసంఘం నాయకుడు అటల్ బిహారీ వాజపేయి, సోద్యయి నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ ఇంకా అనేకమంది నాయకులున్నారు.

పూర్తి పాఠం

భారత, సోవియెట్ దేశాలు కుదుర్చుకున్న శాంతి, స్నేహ, సహకార సంబంధిక పూర్తి పాఠం ఈ విధంగా ఉన్నది

ఇప్పుడున్న స్నేహ సంబంధాలను వృద్ధి పరచుకొనే ఉద్దేశంతోను పటిష్ఠం చేసుకునే ఉద్దేశంతోను

ఉభయ దేశాల మధ్య స్నేహ సహకారాలు అభివృద్ధి ఈ రెండు దేశాల ప్రయోజనాలకే కాక ఆసియా తో పాటు ప్రపంచంలో కూడా శాంతి పరిరక్షణకు దోహదం చేయగలదన్న విశ్వాసంతోను.

అంతర్జాతీయ ఉద్రిక్తతను సవరించడానికి పలు విధానపు అవశేషాలను నిర్మూలించడానికి పరిణామ గతి కృషి చేయాలని విశ్వాసం తిని సుపటిష్ఠం చేయాలన్న ఉద్దేశంతోను

విభిన్న రాజకీయ వ్యవస్థలుకల దేశాల మధ్య కూడా శాంతియుత సహకారం అవసరమన్న విశ్వాసంతోను

ఐక్యరాజ్యసమితి ప్రకారాలలో పేర్కొన్న ఆశయాలు, సూత్రాల పట్ల వగాఢ విశ్వాసాన్ని పునః ప్రకటించడానికి

భారత దేశం ఒక వంక, సోవియట్ సోషలిస్టు రిపబ్లిక్‌ల యూనియన్ మరొక వంక

ఈ ఒడంబడికను కుదుర్చుకోడానికి నిర్ణయించినవి దీనికి భారతదేశం తరపున విదేశాంగ మంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ సోవియెట్ యూనియన్ తరపున విదేశాంగ మంత్రి ఆండ్రీ గ్రోమికో పాలకులు నియుక్తులై ఈ దిగువ పేర్కొన్న విధంగా ఒడంబడిక కుదుర్చుకున్నారు

ఆర్టికల్ 1 :- ఉభయదేశాల మధ్య, ప్రజల మధ్య సుస్థిరశాంతి స్నేహం పెంపొందించడానికి ఉభయపక్షాలు మనస్సాక్షిగా కోరుకుంటున్నాయి ఇరుపక్షాలు రెండవ పక్షం వారి స్వాతంత్ర్యానికి సార్వభౌమత్వానికి అతిక్రమణకు ప్రాదేశిక సమగ్రతకు గౌరవించాలి ఆ తరంగిణి వ్యవహారాలలోకి జోక్యం చేసుకోరాదు ఇక్కడ పేర్కొన్న సూత్రాలు పాతివదికగా ఉభయదేశాలు పరస్పరసహకారానికి సమానత్వ ప్రాతిపదికపై ఇప్పుడున్న స్నేహపు బంధాలను ఇరుగుపొరుగు సంబంధాలను పటిష్ఠం చేసుకుంటాయి.

ఆర్టికల్ 2 :- తమ దేశాల ప్రజలు సుస్థిరశాంతితో, భద్రంగా మనడానికి వీలైన సంకల్పాలు తీసుకోవాలన్న లక్ష్యంతో ఈ ఉభయదేశాలు అనిపించాలి, ప్రపంచంలో శాంతిపరిరక్షణకు, ఆయుధ పోటీ నివారణకు, అంతర్జాతీయ వర్యవేక్షణలో అణ్వస్త్రాలు సంప్రదాయసిద్ధమైన ఆయుధాలతోసహా సార్వభౌమ, సంపూర్ణ నిరాయుధీకరణను సాధించడానికి ప్రయత్నాన్ని కొనసాగించడానికి తమ నిశ్చయాన్ని ప్రకటిస్తున్నాయి

ఆర్టికల్ 3 :- వర్ణ వర్గ భేదాలతో నిమిత్తంలేకుండా ప్రపంచ ప్రజలు జాతులు అన్నీ సమానమేనన్న ఉదాత్త ఆశయం పట్ల తమ విశ్వాసం దృష్ట్యా ఉభయ దేశాలు పరస్పరసహకారాన్ని వర్ధిల్లివిధతనుఅది ఏరూపంలోఉన్న ఖండించడమేగాకుండా వాటిని తొలగించేలే విధంగా సంపూర్ణంగా నిర్మూలించడానికి కృషిచేయాలన్న తమ నిశ్చయాన్ని పునరుద్ఘాటిస్తున్నాయి

ఆర్టికల్ 4:- అన్ని దేశాలతోను స్నేహపూర్వక సహకార సంబంధాలను ఏర్పరచుకునే లక్ష్యంతో రష్యా అవలంబిస్తున్న శాంతి విధానాన్ని భారతదేశం స్వాగతిస్తున్నది

సోవియెట్ యూనియన్ భారత దేశపు అలీన విధానాన్ని గౌరవిస్తున్నది ఆవిధానం ప్రపంచ శాంతికి అంతర్జాతీయ భద్రతకు, అంతర్జాతీయ ఉద్రిక్తతా నివారణకు తోడ్పడుతుందని నమ్ముతున్నది

ఆర్టికల్ 5:- పరస్పర తీవ్ర భద్రతను కాపాడటంలో ఉభయదేశాలు అంతర్జాతీయ రంగంలో పరస్పరం సహకరించుకోవడం అత్యావశ్యకమని గుర్తించి ఉభయ దేశాలకు సంబంధించిన పని అంతర్జాతీయ సమస్యపైన తమ వాయకుల సమావేశాలు అభిప్రాయాల మార్పిడిద్వారాను అధికార ప్రతినిధివరాలను ప్రత్యేక దూతలను పంపుకోవడంద్వారాను, దౌత్య మార్గాల ద్వారాను ఎప్పటికప్పుడు సంప్రదింపులు సాగించుకుంటూ ఉంటాయి

ఆర్టికల్ 6:- ఉభయ దేశాలమధ్య ఆర్థిక, వైజ్ఞానిక, సాంకేతిక సహకారం అవశ్యకతను గుర్తించిన ఈ దేశాలు 1970 సంవత్సరపు భారత సోవియెట్ వాణిజ్య ఒప్పందంలో నిర్దేశించిన సూత్రాలకు ప్రమేయం అమలులోఉన్న ప్రత్యేకమైన ఏరాట్టుకు లబడి తమ వ్యాపార రవాణా, కమ్యూనికేషన్ సంబంధాలను ఉభయ దేశాలకు లాభకరమైనవిధంగా సమానత్వ ప్రాతిపదికపై విస్తరించుకోడానికి నిశ్చయించాయి

ఆర్టికల్ 7 :- వైజ్ఞానిక, కళా, సాహిత్య, విద్య,వైద్యారోగ్య, వ్రతికా రేడియో, టెలివిజన్. సినిమా యాత్రికుల రంగాలలో తమ సంబంధాలను మరింత అభివృద్ధిపరచుకొంటాయి

ఆర్టికల్ 8 :- ఉభయదేశాల మధ్య చిరస్థాయిగా ఉన్న స్నేహసంబంధాలకు అనుగుణంగా ఇకముందుకూడా ఉభయులలో ఏఒక్క దేశానికైనా వ్యతిరేకంగా ఏర్పాటైన సైనికకూటములలో రెండవ దేశం చేరకుండా ఉండటానికి అంగీకరిస్తున్నది

ఆర్టికల్ 9 :- ఈ ఉభయులలో ఏ ఒక్కదేశంతోనైనా మూడవదేశం పోరాటానికిదిగినట్లయితేఅదేశానికిరెండవదేశం ఎటువంటి సహాయంచేయరాదు ఇటువంటి దురాక్రమణ జరిగినప్పుడులేదా అటువంటి ప్రమాదం ఏర్పడినప్పుడు ఆ ప్రమాదాన్ని ఎదుర్కొడానికి, శాంతి స్థాపనకు సమర్థవంతమైన చర్యలుతీసుకోడానికి ఉభయదేశాలు వెంటనే సంప్రదింపులు ప్రారంభిస్తాయి.

ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికై గత సంవత్సరం కేటాయించిన 4 కోట్ల రూపాయలలో మూడవ వంతు సొమ్ము గ్రామీణ విద్యుదీకరణ పథకం క్రింద ఖర్చు చేసారు

ప్రభుత్వం నేడు విధాననసభలో బల్లపై ఉంచిన ప్రకటన పైవిధంగా తరాయ చేసున్నది. పశ్చిమగోదావరి జిల్లాలో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలలో, జిల్లాపరిషత్తు రోడ పనులకు రెండవ ప్రాధాన్యంఇవ్వనది ఈ కార్యక్రమానికి 180 లక్షల రూపాయల వ్యయంచేశారు ఆ తర్వాత మైనర్ ఇరిగేషన్ పనులక్రింద 1,07 84 000 రూపాయలు వినియోగించారు

ప్రత్యేక గ్రాంటు నుండి చేసిన ఇతర ముఖ్యమైన ఖర్చులు: వరంగల్‌లోని ఆజంజాహి మిల్లులకు 82 లక్షల రూపాయలు; గిరిజన సంక్షేమ కార్యక్రమానికి 48 లక్షలు 50 వేల రూపాయలు; పూర్వం పటణ కమిటీలుగా ఉన్న ప్రాంతాలలో నీటి సరఫరా వథకాలకు 91 లక్షల రూపాయలు వినియోగించారు

రాయలసీమ ప్రాంతంలోకూడా గ్రామీణ విద్యుదీకరణ కార్యక్రమానికి ప్రాధాన్యం ఇచ్చి 195 లక్షల రూపాయలు ప్రత్యేకించారు రాయలసీమ అభివృద్ధికై ప్రత్యేక గ్రాంటుగా మంజూరు చేసిన నాలుగు కోట్ల రూపాయలనుండి పంచినీటి సరఫరా వథకాల క్రింద 33 లక్షలూ 16 వేల రూపాయలు, ఆయకట్టురోడ పనులకు 16లక్షల రూపాయలు, సాంఘిక సంక్షేమ కార్యక్రమాల క్రింద 16 లక్షలూ 10వేల రూపాయలు ఖర్చు చేశారు

కోసా జిల్లాలోని వెనుకబడిన ప్రాంతాలకు గత సంవత్సరం మంజూరు చేసిన రెండుకోట్ల రూపాయల ప్రత్యేక గ్రాంటు నుండి గిరిజన సంక్షేమ వథకాలకై సమారు కోటిరూపాయలు, శ్రీకాకుళం జిల్లాలో వంశధార ప్రాజెక్టుకు 50 లక్షల రూపాయలు, శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలలో పూర్వపు జమీందారీ ప్రాంతాలలోని మైనర్ ఇరిగేషన్ చెరువుల పునరుద్ధరణకు 25 లక్షల రూపాయలు ప్రత్యేకించారని ప్రభుత్వ ప్రకటనలో వివరించారు.

అసెంబ్లీలో మహిళలకు కూడా స్థానాల కేటాయింపునకై విజ్ఞప్తి

హన్మకొండ, ఆగస్టు 9

షెడ్యూలు కులాలవారికి కేటాయించిన ప్రకారం మహిళలకు కూడా అసెంబ్లీ సీటాలలో రిజర్వేషన్ కేటాయించాలని వరంగల్ జిల్లా మహిళాసంఘం కోరింది

గ్రామ పంచాయతీ మునిసిపల్ ప్రాంతాలలో మహిళలకు ప్రత్యేకంగా వారి నిధ్యం కల్పినట్లుగానే శాసనసభలో కూడా స్థానాలు కేటాయించాలనీ. లేకపోతే మహిళలు అసెంబ్లీ స్థానాలకు పోటీచేసే అవకాశాలు కోల్పోగలరనీ, వరంగల్ కాంగ్రెస్ మహిళావిభాగ్ ప్రధానకార్యదర్శి శ్రీమతి పి కమలాదేవి ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.

అపోలో చంద్ర గాములకు అఖండ స్వాగతం

హౌస్టన్ ఆగస్టు 9 (ఎ. పి)

19 లక్షలమైళ్లు ప్రయాణం చేసి సురక్షితంగా నిన్న భూమికి తిరిగివచ్చిన అపోలో-15 చంద్రగాములను పాలాయ్ తీరంనుంది వైమానికదళం విమానాలలో ఇక్కడికి తీసుకు వచ్చారు

వర్షం పడుతున్నా లెక్కచేయకుండా అనేకవేలమంది వారికి అఖండ స్వాగతమిచ్చారు

భారత-అమెరికా మైత్రీ సంబంధాలు చెడడం దురదృష్టకరం

సెనేటర్ పెర్సీ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 9 (యు ఎన్ ఐ)

ఇటీవల తూర్పు బెంగాల్‌లో వచ్చిన పరిణామాల నందర్భంగా భారతదేశంతో అమెరికా సంబంధాలు ఇదివరకెన్నడూ లేనంతగా చెడిపోయినాయని సెనేటర్ బార్లెస్ పెర్సీ(రిపబ్లికన్)అన్నారు

"నిర్దిష్ట అవగాహన లేకపోవడం" మూలాన అట్టి పరిస్థితి ఏర్పడిందని "దురదృష్టకరం"అని ఆయన అన్నారు

పాక్ శరణార్థులకు నిలువనీడ కల్పిస్తున్నందుకు ఆయన భారతదేశ ప్రభుత్వాన్ని శ్లాఘించారు

తూర్పు పాకిస్తాన్‌లో పడిన బాధల గురించి శరణార్థులు తనకు చెప్పారని అవి వర్ణనాతీతమైనవి కానివి అయన అన్నారు

భారత పాకిస్తాన్ మధ్య సంబంధాలు పూర్తిగా చెడిపోయినాయనీ, అయితే ఉభయదేశాల మధ్య యుద్ధం రాకుండా మార్గం చూడాలని ఆయన అన్నారు

భాగీరథపూర్ కాలువలో నీరు తగ్గుదల

అనకట్ట మరమ్మతులో జాప్యంవల్ల రైతుసంఘం ఆందోళన

భానాపూర్ ఆగస్టు 9

ఆదిలాబాద్ జిల్లా భానాపూర్ వద్ద గోదావరి కాలువలో ప్రవహించే నీటి ప్రమాణం తగ్గిపోతున్నందుకు తాలూకా రైతు సంఘం అధ్యక్షుడు శ్రీ లచ్చారామ్ ఆందోళన వ్యక్తంచేసారు

నీటి పారుదలశాఖ నిర్లక్ష్యం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని శ్రీ లచ్చారామ్ తాజా చేసిన ప్రకటనలో ఆరోపించారు.

అనకట్ట గోడ వాలుగుగోట పీటలు పారిసిండంవల్ల నీరు వృధాగా పోతున్నదనీ పరమ్మతుకై ఏవిధ్రలలోనే చర్యలు ప్రారంభించ పట్టికి ఇంతవరకు మరమ్మతులు పూర్తి చేయలేదు

అనకట్టగోడ మరమ్మతు చేయనందువల్ల గోదావరినీరు వృథాగా సముద్రం లేదనీ శ్రీ లచ్చారామ్ తన ప్రకటనలో అన్నారు

రాష్ట్రంలో పలుచోట్ల కరువు పరిస్థితి

జీవనోపాధికై పట్టణప్రాంతాలకు వారి ఎత్తున ప్రజల వలస

హైదరాబాద్ ఆగస్టు 9

రాష్ట్రంలో ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలో అనావృష్టివల్ల కాటకపరిస్థితి ఏర్పడే ప్రమాదంఉంది తొలకరిజల్లులను నమ్ముకొని విసిన నారుమళ్ళుపూర్తిగా ఎండిపోయాయి బావులు, చెరువులు కుంటలు, నదులు, కాలువలు వర్షాలులేక ఎండిపోయాయి కడివెడు మంచినీరు లభించడంకూడా దురదృష్టమైపోయింది. పశువులు నీరు మేతలేక కనీసం నీరుకూడా లేనందున దుర్భరపరిస్థితి నెదుర్కొంటున్నాయి.

వర్షాలు లేనందున వ్యవసాయ పనులు పూర్తిగా స్తంభించి పోయాయి జీవనోపాధి వ్యవసాయ కూలీలు, తదితర బడుగువర్గాలవారు ఇతర ప్రాంతాలకు వలసపోయే ప్రమాదం ఏర్పడింది పర్యవసానాలకు అధికదరలు, నిరుద్యోగం ప్రమాదం తోడ కావగంటే ప్రజలు జీవనోపాధికై నానాయాతనలు అనుభవిస్తున్నారు

